W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
6-9-2025

## జీపీఓ నియామకాలపై ఖమ్మం నిరుద్యోగుల ఆగ్రహం



కాంగ్రెస్ ప్రభు త్వం అట్టహాసంగా చేపట్టిన జీపీఓ నియామకంపై ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికే ఉద్యోగాలు ఉన్న వీఆర్ఏలు, వీఆర్వోలకు మళ్లీ నియా మక పత్రాలు ఇవ్వడం తాము నిరుద్యో గులను మోసం చేయడమేనని మండిపడ్డారు.

08

# జీఎస్టీ తగ్గింపుతో ఊరట

ఖమ్మం, మహా

04

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

- జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఊరట
- 56వ మండలి సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయాలు
- పండుగ బహుమతిగా జీఎస్టీ రాయితీలు
- కాంగ్రెస్ వైఫల్యాలు.. మోదీ విజయం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు




"ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొస్తున్న జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు నిజమైన శ్రీరామరక్ష వంటివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జీఎస్టీ కార్యాలయం ఎదుట ఆయన నేతృత్వంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్ణయాలు, రాష్ట్ర కాంగ్రెస్ వైఫల్యాలు చర్చనీయాంశమయ్యాయి.

### వన్ నేషన్ - వన్ ట్యాక్స్

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలోపేతం అవుతోందని కోటేశ్వరరావు గుర్తుచేశారు. వన్ నేషన్ - వన్ ట్యాక్స్, వన్ నేషన్ - వన్ లా వంటి సంస్కరణలు దేశ ప్రజలకు సౌలభ్యాన్ని తెచ్చాయని అన్నారు. బ్రిటీష్ కాలం నుండి అమలులో ఉన్న భారమైన పన్ను వ్యవస్థను రద్దు చేసి, సులభమైన ట్యాక్స్ విధానం అమలు చేయడం వల్ల వ్యాపార వృద్ధికి దోహదమైందని చెప్పారు. ఈ సింప్లిఫైడ్ ట్యాక్స్ విధానం వల్లే భారత్ త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

### జీఎస్టీ చారిత్రాత్మక నిర్ణయాలు

న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను మండలి సమావేశంలో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఊరటనిచ్చే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కోటేశ్వరరావు వివరించారు. ముఖ్యంగా 12% మరియు 28% పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసి, నిత్యావసర వస్తువులను 5% లేదా జీరో శాతం కిందకు తీసుకు రావడం సాధారణ ప్రజలకు భారీ ఉపశమనం కలిగిం చిందని అన్నారు.



07

దంతెవాడ-బీజాపూర్

## సరిహద్దులో రక్తపాతం

### భారీ ఎన్‌కౌంటర్

నారాయణపూర్ జిల్లా పరిధిలో మావోయిస్టులకు భద్రతా బలగాలు మరోసారి గట్టి దెబ్బ కొట్టాయి. శుక్రవారం తెల్లవారు జామున దంతెవాడ-బీజాపూర్ అటవీ ప్రాంతంలో ప్రత్యేక దళాలు మావోయిస్టులను ఎదుర్కొన్నాయి.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### ఎమ్మెల్యే పాయం

అన్ని రంగాలలో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవీ క్లబ్, మండల విద్యాశాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

09

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం,మహా:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు



రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని సింగరేణి అంబేద్కర్ నగర్ వాటర్ ప్లాంట్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 5: మహా:** సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలో గాలి,నీరు కలుషితం అయ్యాయని కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని కాలనీవాసులు పలుమార్లు నిరసన తెలిపారు. స్పందించిన



సింగరేణి యాజమాన్యం తాత్కాలిక ఉపశమనముగా కాలనీ ప్రజలకు త్రాగునీరు సౌకర్యం అందించడానికి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించింది. నిర్మాణం పూర్తి చేసుకొని సుమారు సంవత్సరం గడుస్తున్నప్పటికీ కాలనీ ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి రావడం లేదు.నిత్యవసరమైన త్రాగునీరు ఇతర వాటర్ ప్లాంట్లలో రోజుకు 20 లీటర్లు 20 రూపాయలతో కొనుగోలు చేయవలసి వస్తుందని ప్రకృతిలో ఉచితంగా లభించే త్రాగునీరు సింగరేణి కాలుష్యం కారణంగా నెలకు 600-1000 రూపాయలు ఖర్చు చేసి కొనాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తిపడి పనులు ప్రారంభించడం కమిషన్ అందగానే పనులు పక్కన పెట్టడం సింగరేణి యాజమాన్యం పనితీరు అయిందని స్థానికులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు.సింగరేణి శైలోబంకర్ కాలుష్యం భరించలేక తమ కాలనీకి పునరావాసం కోరుకుంటున్నామని తమ సమస్య తీరేవరకు కాలనీ ప్రజలకు త్రాగునీరు అందించాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు.

## ఘనంగా గణనాథుడు శోభా యాత్ర..

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం గణపతి శోభాయాత్ర కార్యక్రమాన్ని కోలాటాలతో



డిజె చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపతికి వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గణనాథుడు విగ్రహాన్ని అందించిన గుగులోతు శంకర్ దంపతులు, మరియు బాబురావు, దంపతులకు, అభినందన తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, హిందూ సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు. ఈ శోభాయాత్రలో కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## లంపి స్కిన్ వ్యాధి నుండి పశువులు ను ప్రభుత్వం కాపాడాలి

**కొణిజర్ల, మహా:** కొణిజర్ల సెప్టెంబర్ ఐదు పశువులకు లంపి స్కిన్ వ్యాధితో మరణించకుండా పశువులు కాపాడాలని తెలంగాణ రాష్ట్ర పాడి రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం చిన్న గోపతి గ్రామంలో లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులను పరిశీలించారు పశువులు లంపి స్కిన్ వ్యాధి రావడంతో పశువులు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పశు వు వైద్య శాఖ అధికారులు స్పందించి పశువులు కు తక్షణమే ఉచితంగా మందులు వైద్యం అందించాలని వారు అధికారులు కోరారు వీరితోపాటు రైతు సంఘం మండల అధ్యక్షులు దేరంగుల లక్ష్మయ్య బందారు కొరువీరు పశు వులు రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఎప్పటికీ మన రోజులు కావు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 మహా:** ఎప్పటికీ మన రోజులు కావనే విషయాన్ని పార్టీల నేతలు గ్రహించాలని, నోరును అదుపులో పెట్టుకొని ఇతరులపై విమర్శలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భూక్య సుధాకర్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. మండల కేంద్రంలో



విలేకరులతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. సిగ్గులేని వెధవలు, బట్టలు ఊడదీసి తరుముతాం, బట్టలిప్పి కొడుతా అంటూ పనికిమాలిన పదజాలంతో మాట్లాడడం మొగోని లక్షణం కాదని మండిపడ్డారు. ఎప్పటికీ మన రోజులు ఉండవని, అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందనే విషయాన్ని నేతలు గ్రహించాలని సూచించారు. కొందరు నేతలు గతాన్ని మర్చి ప్రవర్తిస్తున్నారని, నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం నాయకుల లక్షణం కాదని విషయాన్ని గుర్తుంచుకోవాలని చురకలంటించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం దేనికి నిదర్శనమని, కొట్లాడుకుందాం అనే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరును ఎప్పటికప్పుడు తిప్పి కొట్టవలసిన బీఆర్ఎస్ నేతలపై ఉందని చెప్పారు. గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం పనితీరు ఏమిటో ప్రజల కండ్ల ముందు కనిపిస్తుందని కాంగ్రెస్ నేతలకు చురకలంటించారు...

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం మూసివేత

**కూసుమంచి, మహా:** ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు లోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంను మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో జగన్మోహన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 09:56 ని. ల నుండి రాత్రి 1: 26ని ల వరకు ఈ గ్రహణము ఉంటుందన్నారు. కావున ఆలయము ఆదివారము మధ్యాహ్నము 1:30 ని. లకు మూసివేసి మరల సంప్రోక్షణ అనంతరము 8 వ తేదీ సోమవారము ఉదయం 10 గంటల నుండి దర్శనము ఉంటుందని తెలిపారు. ఈ గ్రహణమును శతభిష, పూర్వాభాద్ర నక్షత్రముల మరియు కుంభ, మీన రాసుల వారు చూడరాదు.

## రామాలయంలో అన్న ప్రసాదం పంపిణీ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 05, (మహా):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధి నర్సాపురం రామాలయంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. గ్రామస్తుల ఆర్థిక సహాయ సహకారాలతోటి, గణపతి లడ్డు ప్రసాదంతో పాటు, పాలు పొంగలి, రకరకాల రుచికరమైన వంటలను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. మహా అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలు, పెద్దలు, మహిళలతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని దైవనామ స్మరణ చేస్తూ, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి, వైస్ చైర్మన్ నాగ శ్రీనివాసరావు యాదవ్, పాలకమండలి సభ్యులతోపాటు, గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, విగ్రహ దాత పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, దార బోయిన రవి, తెల్లబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బీమా పెంపును స్వాగతిస్తున్నాం



**మణుగూరు మహా:** తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణ బీమా మొత్తాన్ని రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిన నిర్ణయాన్ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అనుబంధం తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (హెచ్ 74) జిల్లా అధ్యక్షుడు ఆర్ మధుసూదన్ రెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహజమరణ బీమా మొత్తాన్ని రూ.1.30 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలన్న డిమాండ్ ను పట్టించుకోకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం రూ.2 లక్షలకు పెంచినందుకు నిరసన తెలిపారు. అదే సమయంలో ఈ క్లెయిమ్స్‌ను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు పేర్కొన్నారు. బోర్డు ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా కార్మిక శాఖ ఆధ్వర్యంలోనే ఈ సేవలు అందించాలని డిమాండ్ చేశారు. మరిన్ని సంక్షేమ చర్యల్లో భాగంగా, డెలివరీ గిఫ్ట్, వివాహ కానుక మొత్తాలను రూ.30 వేలు నుండి రూ.1 లక్షకు పెంచాలని, అలాగే 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.9 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.

## పువ్వాడ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



**ఖమ్మం, మహా:** మమతా విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ శ్రీమతి పువ్వాడ జయశ్రీ తండ్రి బొందలపాటి కృష్ణయ్య అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పువ్వాడ కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు దంపతులను కూడా వీరు కలసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మమతా విద్యా సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ చౌదరి, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, నేతలు వల్లభనేని రామారావు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతి ఘనంగా



**మణుగూరు మహా:** మణుగూరు సిపిఐ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహా కార్మిక నాయకుడు మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సరెడ్డి పుల్లారెడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల కోసం జీవితాంతం పోరాడిన కొమరయ్య ఆశయ సాధనకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా నాయకులు జంగం మోహన్ రావు, ఆర్. లక్ష్మీనారాయణ, కార్యక్రమంలోసీనియర్ నాయకులుఎస్కే సర్వర్, తోట రమేష్, చింతల దశరథం,కొత్తపల్లి సీతారాములు, జక్కుల రాజబాబు, పిండిగ రఘువరన్, సమ్మక్క, నిర్మలపులిగల్ల రమేష్, సుజాత, ప్రమీల, పాయం లక్ష్మి, అదెర్ల రాములు, పాయం శీను, కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, బోసెట్టి సంపత్, బాడిస సతీష్, తదితరులు పాల్గొని, కొమరయ్యను నిస్వార్థ కార్మిక నేతగా అభివర్ణిస్తూ సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఘన నివాళులు అర్పించారు.

## పంట నష్టపరిహారం అందించాలి



**కారేపల్లి, మహా:** ఏజెన్సీ ప్రాంతాలలో రవాణా సౌకర్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శించారు. కారేపల్లి మండలం మాణిక్యారం లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు నిర్వహిస్తున్న బస్ సర్వీసులు ఎప్పుడూ వస్తాయో ఎప్పుడు రద్దు అవుతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం నుండి గాదెపాడు నడుచు ఆర్టీసీ సర్వీసు వారం రోజులుగా నడవటం లేదని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం దానికి అనుగుణంగా బస్ సర్వీసులు పెంచకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని గ్రామ పంచాయతీలకు నిధులు లేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కరపటి సీతారాములు, కల్తీ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 108 పరుగెత్తుతోంది

### ఆసుపత్రికి సమానంగా వైద్య సేవలు అత్యవసన సేవలతో మన్ననలు





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 మహా :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తోంది 108 అంబులెన్స్..దేశ వ్యాప్తంగా 24 గంటలు అత్యవసర సేవల కోసం ఉచితంగా కాల్ చేయగల ట్రోల్ ఫ్రీ నెంబర్ ఇది... ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చక్కని సేవలు అందిస్తోంది. క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చటం ద్వారా ఎందరికో ప్రాణదానం చేసింది. 2005 లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్.రాజశేఖర్రెడ్డి 108 సేవలను ప్రారంభించారు. అప్పటి నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 108 పరుగెత్తుంది... వేలాది మందికి సేవలు అందించటంతో పాటు ప్రాణాలను కాపాడి సంజీవని గా నిలిచింది. ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ వంటి అత్యవసర పరిస్థితులలో కూడ 108 సిబ్బంది విరామం ఎరుగత కుటుంబాలను వదిలి ఫ్రంట్ లైన్ వారియర్ గా ప్రజలకు సేవలు అందించారు. జిల్లా ప్రజల పట్ల సంజీవనిగా నిలుస్తుంది. ఎవరైనా 108 కు కాల్ చేసి ఆపదలో ఉన్నామని తెలియజేస్తే వారికున్న జీపీఎస్ సహాయంలో దగ్గరలోని అంబులెన్స్ సంఘటనా స్థలానికీ కూయ్.. కూయ్ అని 20 నిమిషాలలో చేరేలా చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితులలో ఉన్న వ్యక్తులకు తక్షణమే వైద్య సేవలు అందిస్తారు. తదుపరి చికిత్స కోసం ఆసుపత్రులకు సకాలంలో చేరవేస్తారు. ఇందు కోసం 108 అంబులెన్స్ లో శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్(ఈయంటీ) వాహనాన్ని సురక్షితంగా గమ్యస్థానికి చేర్చగల సమర్థుడైన ఫైలెట్ ఉంటారు. అత్యవసర రోగులు, బాధితులకు చికిత్స అందిస్తూ ఆసుపత్రికి చేర్చటానికి 108 అంబులెన్స్ లో అవసరమైన అన్ని రకాల వైద్య పరికరాలు ఉంటాయి. గ్లూకోమీటర్, బీపీ ఆపరేటర్, ధర్మమీటర్, విషం తాగిన వారికి చికిత్స అందంచటానికి సక్సెస్ ఆపరేటర్, గుండెపోటు బాధితులకు షాకింగ్ చికిత్స అందించటానికి కార్డియాక్ ఏఐడీ యంత్రం, ఆక్సిజన్, స్ట్రేచర్, కాలు చేతులు విరిగి లేవలేని వారికి స్కూప్ లి స్ట్రేచర్ ప్రమాదంలో వెన్నుపూస విరిగి కదలలేని వారికి స్ప్యోయిన్బోర్డు . తదితర వైద్య పరికరాలు ఉంటాయి. ఆసుపత్రిలో చేర్చే వరకు ఆ "పరికరాలను ఉపయోగిసూ రోగులకు ఈఎంటీలు ప్రాథమిక చికిత్స' తదితర వైద్య పరికరాలు ఉంటాయి. ఆసుపత్రిలో చేర్చే వరకు ఆ పరికరాలను ఉపయోగిసూ రోగులకు ఈఎంటీలు ప్రాథమిక చికిత్స అందిస్తారు.

**సిబ్బంది పాత్ర కీలకం**

108 అంబులెన్స్ లో శిక్షణ పొందిన మెడికల్ టెక్నీషియన్ తో పాటు సమర్థడైన ఫైలెట్ అందుబాటులో ఉంటారు. ఘటనా స్థలం నుంచి అంబులెన్స్ కు ఫోన్ రాగానే సిబ్బంది వెళ్లి క్షతగాత్రులను అంబులెన్స్ లో తక్షణమే ప్రథమ చికిత్స అందిస్తారు. ఈ విజయం లో సిబ్బంది పాత్ర కీలకం.

పి.శివకుమార్, పోగ్రామ్ మేనేజర్, ఖమ్మం

**ప్రాణాలను కాపాడటమే లక్ష్యం**

ప్రమాద సమయంలో ఆసుపత్రులకు తరలించే లోపు వాహనంలోనే ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నాం. 108 సేవలు గత 20 ఏళ్ల గా జిల్లా ప్రజల హృదయాలలో చేరగని ముద్ర వేశాయి. సిబ్బంది పండుగల సమయంలోనూ కుటుంబాలను వదలి సేవలో నిమగ్నమవటం వారి సేవా దృక్పదానికి నిదర్శనం. వాహనాలను నిత్యం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తుంటాం.

దుర్గాప్రసాద్, 108 జిల్లా మేనేజర్, ఖమ్మం

## 13న మధిరలో నేషనల్ లోక్ అదాలత్‌ను సక్సెస్ చేయండి



**కూసుమంచి, మహా:** సెప్టెంబర్ 13వ తేదీన ఖమ్మం కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని, దానిని కూసుమంచి మండలం పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజి చేసుకునేందుకు సెప్టెంబర్ 13 వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడునని వెల్లడించారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు చిట్ఫండ్, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు తదితర వాటిని ఈ లోకదాలత్ లో రాజి చేసుకుని కేసును క్లోజ్ చేసుకునే అవకాశం ఉందనీ, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 800 మందికి మహా అన్నదానం



**మణుగూరు, మహా :** మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీ ఎక్సెంట్ స్కూల్ వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై గణపతికి పూజలు చేసి, అన్న ప్రసాదాలను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది అని, యువత ఐక్యంగా ముందుండి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో కమిటీ సభ్యులు సిఐ నాగబాబును శాలువాతో సత్కరించారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఊరట

- మోదీ చిత్రపటానికి ఖమ్మంలో పాలాభిషేకం
- 56వ మండలి సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయాలు
- పండుగ బహుమతిగా జీఎస్టీ రాయితీలు
- కాంగ్రెస్ వైఫల్యాలు.. మోదీ విజయం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, మహా:** ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొస్తున్న జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు నిజమైన శ్రీరామరక్ష వంటివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జీఎస్టీ కార్యాలయం ఎదుట ఆయన నేతృత్వంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్ణయాలు, రాష్ట్ర కాంగ్రెస్ వైఫల్యాలు చర్చనీయాంశమయ్యాయి.

### జీఎస్టీ చారిత్రాత్మక నిర్ణయాలు.. ప్రజలకు మేలు.

న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను మండలి సమావేశంలో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఊరటనిచ్చే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కోటేశ్వరరావు వివరించారు. ముఖ్యంగా 12% మరియు 28% పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసి, నిత్యావసర వస్తువులను 5% లేదా జీరో శాతం కిందకు తీసుకురావడం సాధారణ ప్రజలకు భారీ ఉపశమనం కలిగించిందని అన్నారు. పాలు, పనీర్, హేర్ ఆయిల్, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూలపై జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుతోందని వివరించారు. పండుగల వేళలో వస్తువులు అగ్గు ధరలకు లభించడం సాధారణ కుటుంబాలకు పెద్ద వరమని అభిప్రాయపడ్డారు.

### వన్ నేషన్ - వన్ ట్యాక్స్ .. ఆర్థిక వ్యవస్థ బలోపేతం.

ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలోపేతం అవుతోందని కోటేశ్వరరావు గుర్తుచేశారు. వన్ నేషన్ – వన్ ట్యాక్స్, వన్ నేషన్ – వన్ లా వంటి సంస్కరణలు దేశ ప్రజలకు సౌలభ్యాన్ని తెచ్చాయని అన్నారు. బ్రిటీష్ కాలం నుండి అమలులో ఉన్న భారమైన పన్ను వ్యవస్థను రద్దు చేసి, సులభమైన ట్యాక్స్ విధానం అమలు చేయడం వల్ల వ్యాపార వృద్ధికి దోహదమైందని చెప్పారు. ఈ సింప్లిఫైడ్ ట్యాక్స్ విధానం వల్లే భారత్ త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

### మోదీ సంస్కరణలు .. పండుగ బహుమతి...

"వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల ముందు మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం ప్రజలకు బహుమతిగా నిలుస్తోంది. ఇది సాధారణ ట్యాక్స్ తగ్గింపు కాదు, కోట్లాది మందికి ఊరట కలిగించే చారిత్రాత్మక నిర్ణయం" అని కోటేశ్వరరావు అన్నారు.

### కేంద్రం అభివృద్ధి దిశగా

**"మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాన్సెప్ట్‌తో జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు లాభం కలుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో జీఎస్టీ అమలు చేసిన ప్రభుత్వాలు నిలవలేకపోయినా, భారత్‌లో మాత్రం మోదీ ప్రభుత్వం రెండుసార్లు విజయం సాధించింది. ఇది మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనం" అని కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు.**

### బీజేపీ జిల్లా వ్యాప్తంగా సంబరాలు...

**జీఎస్టీ తగ్గింపును ప్రజలకు చేరువ చేయడానికి బీజేపీ రాష్ట్రస్థాయి కార్యక్రమాలు చేపట్టనుంది. మహిళా మోర్చా, యువమోర్చా, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.**

### కాంగ్రెస్ వైఫల్యాలు ..

**కాంగ్రెస్ పార్టీపై మండిపడుతూ -"ప్రజల కోసం ఏమీ చేయని కాంగ్రెస్, ప్రధాని మోదీపై నిరాధార విమర్శలు చేస్తోంది. ముఖ్యంగా మోదీ తల్లి పై దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధం. దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది" అని కోటేశ్వరరావు తెలిపారు. తెలంగాణలో యూరియా కొరతపై కూడా మండిపడుతూ "దేశవ్యాప్తంగా యూరియా సరఫరా చేస్తున్నా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తోంది. రైతులు ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టలేకపోతోంది" అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు గంటల విద్యాసాగర్, వక్కలంక సుబ్రమణ్యం, మందడపు సుబ్బారావు, జ్వాలా నరసింహారావు, యార్లగడ్డ రాఘవ, మేకల నాగేంద్ర, మంద సరస్వతి, రజినీ రెడ్డి, నాగమణి, రాజేష్, వీరు టేకుమట్ల, కుమిలీ శీను, ఆర్.వి.ఎస్. యాదవ్, యుగంధర్, బోయినపల్లి సురేష్, రీగన్ ప్రతాప్, తోడుపనూరి రవీందర్, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.**



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 05, (మహా):** భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జూలూరుపాడు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను, యోగ గురువు బోస్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఒక గురువు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే దాని ప్రభావం మొత్తం సమాజంపై ఉంటుందని, అందువల్ల గురువులపై సామాజిక బాధ్యత ఎంతో ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే నేడు సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని తెలిపారు.

# మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**తల్లాడ, మహా:** పేద ప్రజల నిత్యావసరాల భారం తగ్గేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయానికి గుర్తింపుగా తల్లాడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదల పట్ల చూపిన దయను ప్రతిబింబించే ఈ సంస్కరణల సందర్భంగా స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. నిత్యావసర వస్తువులపై 28 శాతం పన్నును 18 శాతానికి, 18 శాతం పన్నును కేవలం 5 శాతం వరకు తగ్గించినట్లు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది. ఈ నిర్ణయం పేదలతో పాటు మధ్యతరగతి కుటుంబాలకు కూడా ఉపశమనం కలిగిస్తుందని నాయకులు భావిస్తున్నారు. ప్రజల ఆర్థిక భారం తగ్గించే దిశగా మోదీ తీసుకున్న ఈ సంస్కరణ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## అన్ని దానాల కన్నా అన్నదానమే గొప్పది



**ఖమ్మం అర్బన్, మహా:** అన్ని దానాల కన్నా అన్నదానమే గొప్పదని, ఏ దానం చేసినా కూడా అవతలి వ్యక్తిని తృప్తి పరచలేము కానీ ఒక్క అన్నదానం లోనే ఆ గొప్పతనం ఉందని సాయి విహార్ అపార్ట్మెంట్ కమిటీ చైర్మన్ భూక్యా భాషా అన్నారు. బల్లేపల్లి లోని సాయి విహార్ అపార్ట్మెంట్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అపార్ట్మెంట్ గౌరవ అధ్యక్షులు మండేపూడి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సామినేని గంగాధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షులు భాషా మాట్లాడుతూ... హిందూ పురాణాల ప్రకారం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని భావిస్తూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ మండేపూడి నరసింహారావు, ప్రగతి ఫ్రైడ్ కమిటీ చైర్మన్ మండేపూడి జగదీష్, విగ్రహ దాత రెంటాల భరత్ కుమార్, కమిటీ సభ్యులు హట్కర్ భద్రు నాయక్, ప్రకాశరావు, భూక్యా దేవా నాయక్, పుల్లయ్య గౌడ్, భీమా నాయక్, వంశీ, మాణిక్ చంద్, షాజీరావు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్ర పటంకు పాలాభిషేకం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 మహా:** జీఎస్టీ తగ్గింపు పేదల వరంలాంటిదని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. జీఎస్టీ పన్నుల శాతం ను తగ్గింపు పట్ల పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ చిత్ర పటం కు పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని మోడీ అనేక వస్తువుల' పై పన్నులను తగ్గించారని అన్నారు. పేద ప్రజలకు మరియు చిరు వ్యాపారులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమమే బీజేపీ లక్ష్యం అన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం సంక్షేమమే బీజేపీ లక్ష్యం అన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, షర్ఫుద్దీన్, బాజా రామకృష్ణ, కొండా హర్ష, తంగెళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలంపాట పెరిగిన ఆదాయం

**కారేపల్లి, మహా :** కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ (సంతగుడి) ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువులు , మేకలు గొర్రెల సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు,అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాట లో గత సంవత్సరం కంటే 1,33,000 అదనపు రాబడి సమకూరింది. . అయితే ఆగస్టు 25వ తేదీన ముగ్గురు పాటదారులు వేలం పాటలో పాల్గొనగా ఎండోమెంట్ శాఖ నిర్దేశించిన టార్గెట్ కు అనుగుణంగా పాట రాకపోవడంతో వాయిదా వేసిన వేలం పాట శుక్రవారం ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య అధ్యక్షతన నిర్వహించారు.. గత సంవత్సరం వేలం పాట ద్వారా ఐదు లక్షల 30 వేల ఆదాయం లభించింది అన్నారు. అయితే పండితాపురం కు చెందిన మేకల మహేష్ బాబు యాదవ్ ఆరు లక్షల 63 వేల రూపాయలకు పాటదారులు వేలంలో దక్కించుకున్నారు. పాటదారులు ప్రారంభం నుండి వేలం పాటను పాడాలని ఆసక్తి కనబరచడంతో అధికారులు సైతం ఊహించని దానికంటే అదనంగా 1,33,000 లభించింది. ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న మహేష్ బాబు యాదవును ఆలయ ఈవో శాలువా కప్పి సన్మానించారు



# ఖమ్మం ను ఆదర్శవంతంగా తయారు చేయండి

**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శు భ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిధిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, ఆంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల



నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం

**సత్తుపల్లి, సెప్టెంబర్ 5: మహా:** సత్తుపల్లి పట్టణంలోని శ్రీనివాస్ టాకీస్ రోడ్ 23వ వార్డులో గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు పారంభించారు. గణేశుని దర్శనార్థం విచ్చేసిన భక్తులకు వివిధ రకాల విందు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చాంద్ పాషా,పర్వతనేని వేణు,అద్దంకి అనిల్, క్లబ్ వెంకటేశ్వరరావు,మీదే శ్రీను, బాబు,గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 5: మహా:** పట్టణ పరిధిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో మొదటి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల సరసన ఏర్పాటు చేసిన సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన సర్వేపల్లి రాధాకృష్ణ మొదటి గురువు అని ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తి అనంతరం మొదటి ఉప రాష్ట్రపతిగా,రెండవ రాష్ట్రపతిగా పదవులు దక్కించుకున్న అరుదైన ఘనత తనకు మాత్రమే సొంతమని సర్వేపల్లి కీర్తి ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, తోట గణేష్, కమల్ పాషా, ఐ. శ్రీను,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి



**కారేపల్లి, మహా :** కారేపల్లి చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు(48) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సర్వేశ్వరరావు పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల , కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గౌడ సంఘం మండల అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, సందర్శించి నివాళ్లు అర్పించారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు గంగరబోయిన యాదగిరి, తురక నారాయణ, తురక రాంబాబు, బోళ్ల రామస్వామి, నరసింహ, శ్రీనివాసరావు, గంగరబోయిన సత్యం, తదితరులు పాల్గొన్నారు

# ప్రేమజంట బలవన్మరణం

## భద్రాచలంలో విషాదం

**భద్రాచలం, మహా:** భద్రాచల పట్టణంలో ఓ అమానుష ఘటన చోటుచేసుకుని ఆ ప్రాంతాన్ని విషాదంలో ముంచేసింది. స్థానిక లాడ్జిలో ప్రేమజంట పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపింది. ప్రేమ సంబంధాన్ని కుటుంబసభ్యులు అంగీకరించకపోవడం ఈ దారుణానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాకు చెందిన రవి (38) ఇప్పటికే వివాహితుడు. భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లల తండ్రిగా జీవితం గడుపుతున్నాడు. ఇదిలా ఉంటే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికతో పరిచయం పెరిగింది. బంధువుల ఇంటికి వస్తుండటం ఇద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారింది. ఈ వ్యవహారం బాలిక ఇంటికి తెలిసిపోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను మందలించారు. ఆ తర్వాత రవిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అశ్వాపురం పోలీసులు రవిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దాదాపు 45 రోజుల పాటు జైలులో ఉన్న రవి ఇటీవలే విడుదలయ్యాడు. అయితే విచారణ వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకోవడం ప్రారంభించాడు.

### ఆవేదనలో తీసుకున్న సంచలన నిర్ణయం

ఈ పరిణామాల మధ్య రవి, ఆ బాలిక ఇద్దరూ కలిసి భద్రాచలం పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జికి వెళ్లారు. కుటుంబ సభ్యులు తమ ప్రేమకు అడ్డుగా మారారన్న ఆవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. కొద్దిసేపటికి రవి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలికను లాడ్జి సిబ్బంది గమనించి తలుపులు బద్దలు కొట్టి బయటకు తీసుకువచ్చి సమీప ఆసుపత్రికి తరలించారు. కానీ అక్కడ చికిత్స పొందుతూ ఆమె కూడా ప్రాణాలు కోల్పోయింది.




### పోలీసులు దర్యాప్తులోకి...

లాడ్జి సిబ్బంది సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి ఇరువురు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ముఖ్యంగా రవి ముగ్గురు చిన్నారులు తండ్రి మృతదేహం వద్ద "నాన్నా నాన్నా అంటూ బోరున విలపించటం హృదయ విదారకంగా మారింది.

### సామాజికంగా ఆందోళన...

ఈ ఘటన భద్రాచల పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రేమ సంబంధాలు, ముఖ్యంగా మైనర్ బాలికల అంశం విషయంలో సమాజం లోతైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు భిప్రాయం డుతున్నారు. కుటుంబ వ్యతిరేకత లేదా సామాజిక ఒత్తిడితో యువత ఇలాంటి దారుణ నిర్ణయాలు తీసుకోవడం విచారకరమని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఒక్క బస్తా కోసం జాగారం

- చీదరించుకుంటున్న అధికారులు
- యూరియా లేక రోడెక్కుతున్న రైతులు
- పసుపుపచ్చగా మారిన పొలాలు
- చీడపీడలతో దిగుబడి దెబ్బ

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత రైతులకు కంటికంట నీరెత్తిస్తోంది. పంటల ఎదుగుదల దెబ్బతినడంతో పాటు దిగుబడి గణనీయంగా పడిపోతుందన్న భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆకుపచ్చగా మెరిసిపోవాల్సిన వరి, పత్తి పొలాలు పసుపు పచ్చగా మారిపోవడం రైతు గుండెల్లో కుదుపు కలిగిస్తోంది. శాస్త్రవేత్తలు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. సకాలంలో యూరియా అందకపోతే పంటలకు చీడపీడలు ఎక్కువగా సోకుతాయని, కనీసం 20%–%30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం తప్పదని. ఇక ఈ కొరత మరో నెలపాటు కొనసాగితే రైతులు నష్టపోయేది 40 శాతం వరకు అని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో యూరియా కోసం రైతులు క్యూల్లో రోజులు గడుపుతూ, గ్రామాల్లో రాత్రంతా జాగారాలు చేస్తూ దౌర్భాగ్యకర దృశ్యాలు కనిపిస్తున్నాయిలి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యూరియా కొరత పెద్ద ఎత్తున కుదుపు తెచ్చింది. పంటల ఎదుగుదల ఆగిపోగా, రైతుల కష్టాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వరి, పత్తి పంటలకు యూరియా ప్రాణాధారం. కానీ ఇప్పుడు అదే అందక రైతులు ఆవేదనతో మిగిలిపోతున్నారు. సాధారణంగా వరి పంటకు మూడు దఫాల్లో యూరియా వేయాలి. కానీ ఇప్పుడు మొదటి దశలోనే యూరియా అందక రైతులు తంటాలు పడుతున్నారు. పొలాలు ఆకుపచ్చగా కాంతివంతంగా ఉండాల్సింది పోయి పసుపు రంగులోకి మారిపోతున్నాయి. యూరియా లేకపోవడంతో పంటలు బలహీనపడిపోతున్నాయి.

### చీడపీడల బారి మరింత ముప్పు...

వ్యవసాయ నిపుణులు చెబుతున్న హెచ్చరికలు రైతుల భయాన్ని మరింత పెంచుతున్నాయి. యూరియా లేక పంటలు బలహీనమవుతాయని, దీంతో చీడపీడలు అధికంగా సోకే ప్రమాదం ఉందని స్పష్టంగా చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు అదనంగా పురుగుమందులు పిచికారి చేయాల్సి వస్తుందని, ఇది రైతులకు మరొక భారమని వాపోతున్నారు.

### దిగుబడిపై నేరుగా ప్రభావం...

వరి పంటకు సాధారణ పరిస్థితుల్లో 100 క్వింటాళ్లు దిగుబడి వస్తే, యూరియా కొరత కారణంగా 70 క్వింటాళ్లు మాత్రమే రావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే రైతులు 30 శాతం నష్టపోవాల్సిందేనన్నమాట.

### యూరియా కోసం జాగారం...

జిల్లా స్థాయిలో యూరియా సరఫరా చాలా తక్కువగా ఉంది. రైతులు ఒక్కో బస్తా యూరియా కోసం రాత్రంతా లైన్లలో నిలబడి జాగారం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో యూరియా కోసం క్యూలు కిలోమీటర్ల మేర సాగుతున్నాయి. ఒకవైపు వర్షాలు, మరోవైపు యూరియా కొరతతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి 54,826 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కానీ ఇప్పటివరకు జిల్లాలకు సరఫరా అయినది 15,719 మెట్రిక్ టన్నులే. రైతుల చేతుల్లోకి వెళ్లింది అంతకంటే తక్కువ - కేవలం 12,414 టన్నులు మాత్రమే. ఇక సెప్టెంబర్‌లో 21,244 మెట్రిక్ టన్నుల అవసరం ఉందని లెక్కలు చెబుతున్నాయి.

# పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

**ఖమ్మం , మహా:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పెన్షనర్స్ భవనంలో జరిగిన సీనియర్ ఉపాధ్యాయ పెన్షనర్ల అభినందన సభ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగినది . ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని , ఎన్నో శిలలను శిల్పాలుగా మార్చి జీవితాలను త్యాగం చేసిన ఉపాధ్యాయులను ఎవరూ మర్చిపోరని , తన స్థానం మారకపోయినా తన శిష్యుని అభివృద్ధిని కోరుకునే గురువు పూజ్యుడని కొనియాడారు . ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని . ప్రభుత్వ విద్యారంగాన్ని బతికించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు రిటైర్డ్ ఉద్యోగస్తులంతా ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు . జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నదని రిటైర్ అయిన 16 నెలలు గడిచినప్పటికీ ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అందించడం లేదని డిఏలు ఇవ్వడం లేదు పిఆర్సి



ని మర్చిపోయారని రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య కార్డులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తుందని తెలియజేశారు . జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వైఖరి పట్ల నిరసన తెలుపుతూ భవిష్యత్తులో ఆందోళన చేపట్టినట్టు తెలిపారు

మహా పత్రిక
ANN తెలుగు

## ఘనంగా సింగరేణి కార్మికుల పెన్షన్ ప్రదాత కొమరయ్య వర్ధంతి



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడు, కార్మిక హక్కుల సాధన కర్త, పెన్షన్ ప్రదాతగా నిలిచిన అమరజీవి కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్ల వద్ద కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ మాట్లాడుతూ, కొమరయ్య కృషి ఫలితంగానే 1998 నుంచి గని కార్మికులకు పెన్షన్ అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధనలో కొమరయ్య పోరాటపటమను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మేకల ఈశ్వరరావు, పుల్లారావు, గోలి గంగాధర్ రావు, ఆవుల నాగరాజు, నంబూరు శ్రీనివాస్, శనిగారపు కుమారస్వామి, గుంపెనపల్లి శ్రీనివాస్, జి. శరత్, సాయి ప్రకాష్ చారి, ఆంతోని రవికుమార్, పద్మావతి, రత్నం శివకుమార్, జానకి ప్రసాద్, మంద కోటేశ్వరరావు, దండు విజయ్, ఉడుత శివ, గూడూరు కృష్ణ, ఎన్. రమేష్, యూనస్, రాజేందర్, దరిపల్లి వెంకటేశ్వర్లు, బైరి వెంకటేశ్వర్లు, గౌస్ బాషా తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## మంజులకు ఉత్తమ అవార్డు



**కారేపల్లి, మహా :** కామేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు మాలోత్ మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన గురుపూజోత్సవంలో ఐటీడీఏ పీవో చేతుల మీదుగా మంజుల ప్రశంస పత్రాన్ని తీసుకున్నారు. కారేపల్లి మండలం సూర్యతండకు చెందిన మాలోత్ మంజుల కామేపల్లి ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు. మంజుల మూడు ఏళ్లుగా ఆ సబ్జెక్టులో నూరు శాతం ఫలితాలు అందిస్తూ ఉత్తమ అవార్డులు అనుకుంటున్నారు. వృత్తిపట్ల నిబద్ధత పని చేస్తూ విద్యార్థుల ప్రేమను, అధికారుల మన్నలను పొందుతున్నారు, మంజుల కు ఉత్తమ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటోడ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ యువనాయకుడు టోనీ

**కారేపల్లి, మహా:** కారేపల్లి పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ కు చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు ఈరోజు అనారోగ్యంతో మృతి చెందారు.ఎక్కడ కలిసిన అన్న అంటూ ఆప్యాయంగా పలకరించే సర్వేశ్వరరావు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్(టోనీ) సర్వేశ్వరరావు కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వృత్తిరీత్యా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే సర్వేశ్వరరావు,చిన్న వయసులోనే మృతి చెందటంతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కొంతమేర ఆర్థికసాయం చేసినట్లు టోనీ తెలిపారు.టోనీ వెంట మండల మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, నాగవేల్లి ప్రభాకర్,షరీఫ్,గని,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# దంతెవాడ-బీజాపూర్ సరిహద్దులో రక్తపాతం



**ఖమ్మం, మహా:** నారాయణపూర్ జిల్లా పరిధిలో మావోయిస్టులకు భద్రతా బలగాలు మరోసారి గట్టి దెబ్బ కొట్టాయి. శుక్రవారం తెల్లవారుజామున దంతెవాడ-బీజాపూర్ అటవీ ప్రాంతంలో ప్రత్యేక దళాలు మావోయిస్టులను ఎదుర్కొన్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా, సంఘటనా స్థలంలో పెద్దఎత్తున ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలు లభించాయి. దీంతో ఆ ప్రాంతంలో భద్రత మరింత కట్టుదిట్టం చేశారులి మావోయిస్టుల కదలికలపై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్‌ను చేపట్టాయి. అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులు ముఖాముఖి తగులుకోవడంతో ఇరువైపులా కాల్పులు జరిగాయి. కొంతసేపు కొనసాగిన ఉత్కంఠభరిత కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృత మావోయిస్టుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. స్థలాన్ని శోధించిన అధికారులు అక్కడి నుంచి ఆధునిక తుపాకులు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలు, మావోయిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన మావోయిస్టులు అటవీ లోతుల్లోకి పారిపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఘటన అనంతరం అటవీ ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచుతూ కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ఇటీవల దంతెవాడ, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు ఎక్కువయ్యాయని ఇంటెలిజెన్స్ హెచ్చరించింది. దీంతో ప్రత్యేక దళాలు విస్తృతంగా ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. తాజాగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బగా నిలిచింది.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**చింతకాని, (మహా):** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ హై స్కూల్ నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించడం జరిగినది నేరడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు కేతేపల్లి లక్ష్మీనరసింహారావు పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు తీర్థాల మహేష్ మరియు నామవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాయపూడి నాగమణి గోవిందపురం ఉపాధ్యాయులు ఇమ్మడిశెట్టి నారాయణరావు గార్ల సన్మానించుకోవడం జరిగింది.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అమర్ సింగ్



**టేకులపల్లి - మహా :** కోయగూడెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు బి.అమర్ సింగ్ స్కూల్ అసిస్టెంట్ ఉన్న జిల్లాస్థాయి ,ఉపాధ్యాయుడుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ నుండి కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు గత కొన్ని సంవత్సరాలు కోయగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలకు ఎనలేని కృషి చేశారు.




## సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్

**మణుగూరు, మహా :** సింగరేణి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 7న జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇఫ్ట్ నాయకులు నాజర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు ఏరియాలోని కొండాపురం సిఎస్ పిలో జరిగిన కార్యక్రమంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఆయన మాట్లాడుతూ, పలువురు సంవత్సరాలుగా పర్మినెంట్ ఉద్యోగులతోపాటు సమానంగా పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కాంట్రాక్ట్ వర్కర్లు వెంకటేశ్వర్లు, సంజీవరావు, సాంబయ్య, భద్రం, లింగయ్య, పిచ్చయ్య, కృష్ణ, అరుణ, దేగల సతీష్, రమేష్, జాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా రూప్లా నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 5(మహా ):** ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తూ, అకుంఠిత దీక్షతో ఎన్నో సామాజిక కార్యక్రమాలలో సేవలం దిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసిన రూప్లానాయక్‌కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్ద తండా కు చెందిన గుగ్లోత్ రూప్ల నాయక్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. తాను ఉపాధ్యాయ వృత్తికి వన్నెస్తూ వ్యక్తిగత స్వార్థాన్ని వీడి నిరుపేద విద్యార్థుల కోసం తన అనుకున్న సాయాన్ని అందజేస్తూ అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అనే నినాదంతో పనిచేస్తున్న రూప్ల నాయక్ కు ఐటిడిఏ పిఓ రాహుల్ చేత ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం పట్ల తన సహచర ఉపాధ్యాయులు కుటుంబీకులు రేగళ్ల తండావాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా చలపతిరావుకు గుర్తింపు

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు..సన్మానం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 మహా :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం గ్రామాలు ఉన్నాయి. బడిలో విద్యార్థుల సంఖ్య కోసం ఉపాధ్యాయులు మూడు గ్రామాలకు సొంత ఖర్చులతో ఆటోలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా విద్యార్థులకు ఉదయం... సాయంత్రం రెండు పూటలా బోధించేందుకు ట్యూటర్ ను ఏర్పాటు చేశారు. దీని వలన విద్యార్థుల సంఖ్య పెరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న కృషి ని రాష్ట్ర అధికార యంత్రాంగం గుర్తించింది. సీఎం దృష్టికి ఈ విషయం చేరటంతో శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఆరెగూడెం 'పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చలపతిరావు ను ప్రత్యేకంగా పిలిపించి సీఎం



అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు ను అందించి... ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..రాష్ట్ర స్థాయిలో అవార్డు ను సీఎం చేతుల మీదుగా అవార్డు ను అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సహకారం తో సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# కార్మికహక్కులు రక్షిస్తేనే కొమురయ్యకు మనమిచ్చే ఘననివాళి

## వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 5(మహా):** ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్తిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వై రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వరరావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న జరగబోయే కలెక్టర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి




**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 5 (మహా):** కొత్తగూడెం శేషగిరి భవన్ లో వీసంశెట్టి పూర్ణచందర్ రావు అధ్యక్షతన . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( బి కే ఎం యు ) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ, సెప్టెంబర్ 8 న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం ఈరోజు పోడు భూముల పట్ల ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు వారు సృష్టిస్తున్న విధ్వంసం ఎదిగిన పంటలను నాశనం చేయడం అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను ట్రెంచులు కొట్టడం నిర్దాక్షిణ్యంగా గిరిజనుల పట్ల వ్యవహ రించడం సరైంది కాదని ఫారెస్ట్ అధికారులు పద్ధతి మార్చుకోవాలని పోడు భూమి పై ఆధారపడి జీవిస్తున్న గిరిజనుల పట్ల అమానుషంగా ప్రవర్తించరాదని ఆయన అన్నారు. పోడు భూముల జోలికి రావద్దని పంటలను పీకి వేయడం ట్రెంచులు కొట్టడం వెంటనే ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జీపీఓ నియామకాలపై ఖమ్మం నిరుద్యోగుల ఆగ్రహం



**ఖమ్మం, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన జీపీఓ నియామకంపై ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికే ఉద్యోగాలు ఉన్న వీఆర్ఏలు, వీఆర్వోలకు మళ్లీ నియామక పత్రాలు ఇవ్వడం తాము నిరుద్యోగులను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా గ్రంథాలయం ఎదుట నిరుద్యోగులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మంత్రులపై ఘాటైన విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో 10,954 పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, ఇప్పుడు మాట మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమకు అవకాశం ఇవ్వకుండా, ఉద్యోగులకే ఉద్యోగాలు ఇచ్చి కొత్త నియామకాల పేరుతో ప్రచారం చేసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని నిరుద్యోగులు ఆరోపించారు.

# వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ భీమిరెడ్డి



**కూసుమంచి, మహా:** వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూసుమంచి మండలంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిడిసి చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి ఎస్ఐ నాగారాజు, ఎంపీడీవో రామచంద్రరావు శుక్రవారం నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు.

## అన్ని దానాలలో అన్నదానం మహాదానం



**అశ్వాపురం, మహా:** అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు మొండికుంట లోని బొడ్రాయి బజార్ లో అక్కడి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అక్కడి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కులాలకు మతాలకు అతీతంగా లంభోదరుని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలోకి అదుపుతప్పి పడిపోయిన కారు



**ఖమ్మం, మహా:** ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లగూడెం వద్ద శుక్రవారం రాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. మర్రిపెడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు అకస్మాత్తుగా అదుపు తప్పి సాగర్ కాలువలో పడిపోయింది. కారులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే అంశం ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. స్థానికులు, పోలీసులు కలిసి కాలువలో నుంచి కారును బయటకు తీశే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో క్రేన్ సహాయంతో కారును బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. "కారులో ఎన్ని ప్రాణాలు ఉన్నాయో ఇప్పటివరకు తెలియడం లేదు.కారు బయటకు వస్తే కానీ ఎంతమంది ఉన్నారని విషయం తెలియనుంది.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, మహా :** అన్ని రంగాలలో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవీ క్లబ్, మండల విద్యాశాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవనశైలిని, విలువలను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు తమ వృత్తిలో మరింత అంకితభావంతో ముందుకు సాగి విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరువాత విద్యాశాఖ, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన, ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేశ్, బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగశ్రీ, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, పరమయ్య, షేక్ మీరాహుస్సేన్, రామారావు, తోలం శ్రీనివాసరావు, రఘుమోహనరావు, స్వరూపారాణి, చాముండేశ్వరి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రతినిధులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథ గుప్తా, వనమా లక్ష్మీనారాయణ గుప్తా, చిత్తలూరి రమేష్ బాబు, బొడ్డు పుల్లారావు, కంకటాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారు



**ఎర్రవల్లి, మహా:** రాబోయే రోజులు బీఆర్ఎస్‌కే చెందుతాయని, కాంగ్రెస్ పాలన ప్రజల నుంచి పూర్తిస్థాయి వ్యతిరేకతను సంపాదించుకుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎర్రవల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జరిగిన బాన్సువాడ నియోజకవర్గ సమావేశం రాజకీయ ఉత్సాహం నింపింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 21 నెలల్లోనే ప్రజల ఆశలు తాకట్టు పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గత ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తోంది. పార్లమెంట్‌లోనే కేంద్రం చెప్పింది %-% బీఆర్ఎస్ పాలనలో రూ. 2.80 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశామనీ. కానీ రేవంత్ రెడ్డి 21 నెలల్లోనే రూ. 2.20 లక్షల కోట్లకుపైగా అప్పు చేసి ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేకపోయాడు" అని దుయ్యబట్టారు. యూరియా సంక్షోభంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్ – "రైతులను మోసం చేసేందుకే ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా నిలిపేసింది. పంటల కొనుగోళ్లు, బోనస్‌లు ఎగవేయడానికి కుట్ర జరుగుతోంది. రైతుల పట్ల ఇంత దుర్మార్గమైన ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని విమర్శించారు. ఫిరాయింపుల అంశంపై కూడా ఆయన చురుగ్గా స్పందించారు. "సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాబోయే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయి. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓటమి ఖాయం. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్తాం. పోచారం ఎమ్మెల్యే పదవి పోయే వరకు న్యాయపోరాటం కొనసాగుతుంది" అని ప్రకటించారు. ప్రజల నమ్మకాన్ని చేజార్చుకున్న కాంగ్రెస్ ఇప్పుడు ఎటు వెళ్లాలో అర్థం కాని పరిస్థితిలో ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టాం. కానీ ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో, పూర్వ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంలో పూర్తిగా విఫలమైంది. బాధ్యత వహించి ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు , మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగాశ్రీకి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగశ్రీ కి ఉత్తమ ఉపాధ్యాయు రాలు అవార్డు దక్కింది. శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ నాగాశ్రీ ఈ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో విశిష్ట సేవలందించినందుకు ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆమెకు అభినందనలు తెలిపారు.

